epaper.eenadu.net

# కుటుంబాలకు అండగా సామాజిక భద్రతా పథకాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయికుమార్

బొమ్మలరామారం, న్యూస్‌టుడే: రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన బ్యాంకులలో ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయికుమార్ అన్నారు. బొమ్మలరామారంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథి హాజరై ప్రసంగిస్తూ... బ్యాంకుల ద్వారా అందించే సామాజిక భద్రతా పథకాలు ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలలో పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్తు అవసరాలు తీర్చడానికి ఉపయోగపడతాయన్నారు. బ్యాంకులలో తక్కువ వడ్డీలకే రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. సైబర్ మోసాలపై జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు కృష్ణశర్మ, సతీష్, ఆశలత, శివరామకృష్ణ, ఆంజనేయులు, జంగారెడ్డి, ఎంపీడీవో రాజాత్రివిక్రమ్, సహకార సంఘం ఛైర్మన్ గూదె బాల్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

Date : 31/07/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01